క్లుప్తంగా

నకిలీ అధికారులతో జాగ్రత్త

పులిచెర్ల(కల్లూరు): కొందరు తాము కార్మికశాఖ అధికారులమంటూ వచ్చేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సహాయ కార్మికశాఖ అధికారి కె.ఆర్.ఆనందబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పులిచెర్ల, పాకాల, తవణంపల్లె, ఐరాల మండలాల్లోని దుకాణాదారుల వద్దకు వచ్చి కొంతమంది అధికారులమని చెప్పి మామూళ్లు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దుకాణాదారులకు లైసెన్స్ ఇప్పిస్తామని, అలాగే భవన కార్మికులకు ప్రభుత్వ గుర్తింపుకార్డులు చేయిస్తామని చెబుతూ డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. ఇటువంటి వారిని గుర్తించి వెంటనే సహాయ కార్మిక శాఖ అధికారి 8247861123, 9492555228 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

చింతలవారిపల్లె స్కూల్‌లో తనిఖీలు



విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

సదుం: మండలంలోని చింతలవారిపల్లె ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ శ్రీరాములు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేసి, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరీక్షించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

పెరిగిన కల్యాణమస్తు పథకం నగదు

పలమనేరు: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ కల్యాణమస్తు, ముస్లిం మైనారిటీలకు అందిస్తున్న వైఎస్సార్ తోఫా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం పెంచిందని స్థానిక ఏఎస్‌డబ్ల్యూఓ షకీలా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా గతంలో అందించే రూ.40 వేల స్థానంలో ఇకపై రూ.1.50 లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు. 2022 అక్టోబరు 1 తర్వాత పెళ్లి చేసుకుని మ్యారేజీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను పొందిన వారు ఇందుకు అర్హులన్నారు. అర్హులైన వారు సంబంధించి సచివాలయాల్లో ప్రోత్సాహకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏదైనా సమాచారం కోసం పట్టణంలోని ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయాన్ని సంప్రదించాలని అందులో సూచించారు.

జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు



కుప్పంరూరల్ : గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీధర్

కుప్పంరూరల్: కుప్పం మండల పరిధిలో ఎక్కడైనా జల్లికట్టు, ఎద్దుల పందేలు, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం కంగుంది గ్రామంలో ఎద్దుల పండుగ, కోడి పందేలపై గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి దీనిపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ఎవరైనా అతిక్రమించి పందేలు నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా పండుగ పూట అతిగా మద్యం సేవించి మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వంటివి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

జల్లికట్టు నిషేధం

గంగవరం: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎవరైనా జల్లికట్టు, మైలేరు, కోడి పందాలు, జూదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ అశోక్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం రాత్రి ఆయన మండలంలోని కీలపట్ల గ్రామ ప్రజలకు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డితో కలిసి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మైలేరు, జల్లికట్టు, కోడి పందేలు, నిర్వహణపై నిషేధం ఉందని తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా సంతోషంగా జరుపుకోవాలని, జల్లికట్టు, మైలేరు లాంటివి నిర్వహించి అనవసరంగా ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా నిర్వహించినట్టు తమ దృష్టికి వస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరూ కూడా ఇలాంటి వాటికి పాల్పడరాదని కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మంగళంపేటలో బుధవారం సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నీ ప్రారంభించినట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20116, రెండో బహుమతి రూ.10116 అందజేస్తామన్నారు. ప్రారంభోత్సవంలో స్థానిక సర్పంచ్ మధు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, ఎస్‌ఎంసీ చైర్మన్ మస్తాన్, జాఫర్‌హుసేన్, ఆర్గనైజర్ అబూబాకర్ పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మంత్రి పెద్దిరెడ్డికి హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- పల్లెబాటలో ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

సదుం: గత ప్రభుత్వాలు పుంగనూరు నియోకవర్గాన్ని చిన్నచూపు చూడడంతో ఆశించిన మేర అభివృద్ధి జరగలేదని, ఇప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో పుంగనూరును మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పాలమంద, 79 ఏ చింతమాకులపల్లె, చింతలవారిపల్లె, ఊటుపల్లె పరిధిలోని 38 గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దాశిరెడ్డిగారిపల్లెలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, మిట్టపల్లెలో రూ.8.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, బత్తలవారిపల్లెలో రూ.15.74 లక్షలతో నిర్మించిన బీఎంసీయూ, ఊటుపల్లెలో రూ.17. 50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. మటుకు గ్రామంలో లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. మంత్రికి ప్రతి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో కూడా పల్లెబాట కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారు చెప్పే సమస్యలను ఓపికగా మంత్రి ఆలకిస్తున్నారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ, మిగిలినవి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ, తమ సమస్యలను పరిష్కరిస్తుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న సీఎంలు సహకరించకపోవడంతో పుంగనూరును అనుకున్నంత మేర అభివృద్ధి చేయలేకపోయామని, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. ఆయన చొరవతో పుంగనూరును మరింతగా అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్‌లు మనోహరరెడ్డి, మల్లికార్జుననాయుడు, రెడ్డెమ్మ, శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాధవి, స్వరూప, నాయకులు గురుప్రసాద్ రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మురళీమోహన్ నాయుడు, ప్రభాకరరెడ్డి, సీతాపతి, రవికుమార్‌రెడ్డి, ఎల్లారెడ్డి, అన్నారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, హేమసుందర్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, దాము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ పురుషోత్తం రెడ్డి

రొంపిచెర్ల: మురుగునీటి కాలువల నిర్మాణ పనులను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రెడ్డీశ్వర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలోని బీసీ హాస్టల్ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు మురుగునీటి కాలువ, రెండు కల్వర్టుల నిర్మాణానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వం నుంచి రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించారు. అధికారులు టెండర్లు పిలిచి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు ఎక్కువగా వచ్చిన మురుగునీటి కాలువలో పూర్తిగా పోయే విధంగా కాలువను వెడల్పుగా నిర్మించాలని సూచించారు. వైస్ ఎంపీపీ విజయశేఖర్, నాయకులు కమలాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషాద్రినాయుడు పాల్గొన్నారు.

కోడిపందేలు నిషేధం

పులిచెర్ల(కల్లూరు): సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేల ఆట జల్లికట్టు నిషేధమని కల్లూరు ఎస్‌ఐ రవిప్రకాష్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎవరైనా కోడిపందేలు ఆడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పండుగను అందరూ శాంతియుతంగా సుఖసంతోషాలతో కుటుంబంతో కలిసి జరుపుకోవాలని తెలిపారు.

స్కూళ్లలో ముందస్తు సంక్రాంతి సందడి



తుగడంవారిపల్లె పాఠశాలలో భోగిమంట వేసి సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు



రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో..

సోమల: మండలంలోని నంజంపేట ప్రాథమిక పాఠశాల, తుగడంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ఆవరణలో విద్యార్థులు పొంగళ్లు పెట్టి ముగ్గులు వేసి అలంకరించారు. భోగిమంటలు వేసి విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: సంక్రాంతిని పురస్కరించుకుని పట్టణంలోని పలు పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. అలాగే శ్రీకృష్ణారెడ్డి చైతన్య ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగళ్లు తయారు చేసి, సంక్రాంతి పాటలతో తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

పలమనేరులో..

పలమనేరు: పట్టణంలోని వాణి విద్యాశ్రమంలో సంక్రాంతి ముందస్తు సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రంగోలి పోటీలను నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

మన సంప్రదాయాలను గౌరవిద్దాం

వి.కోట : మన ప్రాచీన సంప్రదాయాలు, సంస్కృతులను గౌరవించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎండీహెచ్ సంస్థ అధినేత పవన్ కల్యాన్ అన్నారు. బుధవారం స్థానిక చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.



రంగోలి పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



వి.కోటలో..

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్సీ భరత్



మహిళకు సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: ప్రజా సంక్షేమంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాష్ట్రప్రభుత్వం వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ భరత్ చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సొన్నేగానిపల్లి పంచాయతీలోని గుండిశెట్టిపల్లిలో ఆయన ఇంటింటికీ వెళ్లారు. అందుతున్న పథకాలను అడిగి తెలుసుకుని సంక్షేమ బావుటా బుక్‌లెట్లను అందజేశారు. ఇతర సమస్యలపై ఆరా తీసి తక్షణ పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజల కష్టాలను తీర్చేందుకు అనేక కొత్త పథకాలను తీసుకువచ్చారని చెప్పారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి తెచ్చిన ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి దేశానికి ఆదర్శంగా నిలిస్తే ఇప్పుడు నాడు-నేడు, అమ్మఒడి, గోరుముద్ద, చేదోడు, వసతి దీవెన, సచివాలయ వ్యవస్థ, ఆర్బీకేలు వంటి అనేక పథకాలను తెచ్చారన్నారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు-వలంటీరు వ్యవస్థ, నాడు-నేడు పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. ప్రతి కుటుంబంలోని వారి కష్టాలు, అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి సీఎం స్థాయిలోనే పథకాల రూపకల్పన సాగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు చంగప్ప, కృష్ణమూర్తి, నాగభూషణమ్మ, సుకుమార్, శ్రీనివాసమూర్తి, నాయకులు కోదండరెడ్డి, చక్రపాణిరెడ్డి, విజయకుమార్, ప్రభాకరరెడ్డి, లోకనాథరెడ్డి, నిసార్, అయ్యప్పరెడ్డి, మునిరత్నం గౌడు, దేవేంద్రప్ప, అశ్వత్‌బాబు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తుల తయారీపై శిక్షణ

చౌడేపల్లి: ఆహార పదార్థాల తయారీ ఉత్పత్తులు నిల్వలపై మహిళా సంఘాల సభ్యులకు బుధవారం శిక్షణ నిర్వహించినట్లు వైఎస్సార్ క్రాంతిపథకం ఏపీఎం సర్వోత్తమరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో చేతి వృత్తుల్లో నైపుణ్యం పొందిన మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తినుబండారాల తయారీ, నైపుణ్యత, నిల్వ, మార్కెటింగ్ అంశాలపై చైతన్యవంతులను చేస్తూ ప్రాజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేతివృత్తుల వారికి యాంత్రీకరణ పనిముట్లను 35 శాతం రాయితీ ధరకే మంజూరు చేస్తోందన్నారు. ఆర్థిక పురోగతి సాధించేందుకు నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ట్రైనర్ ధనుంజయ్, డీపీఎం మధుసూదన్, సీసీలు నూర్‌అహమ్మద్, వెంకటపతి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం



మాట్లాడుతున్న సర్పంచ్ రాజగోపాల్

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లి పంచాయతీ పరిధిలోని గెర్నిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు స్థానిక సర్పంచ్ రాజగోపాల్ అన్నారు. బుధవారం గెర్నిపల్లి దళితవాడలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో దళిత శ్మశాన వాటిక, మురుగునీటి కాలువల నిర్మాణం, నిరుపేదలకు ఇంటి మంజూరు, చేతి వృత్తులవారికి పభుత్వం నుంచి ఆర్థిక వనరులు ఏర్పాటు చేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామన్నారు. మండల ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీ మండలాధ్యక్షుడిగా మస్తాన్



మంత్రి చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న మస్తాన్

సోమల: వైఎస్సార్‌సీపీ మండల మైనారిటీ అధ్యక్షుడిగా పెద్ద ఉప్పరపల్లెకు చెందిన మస్తాన్ వలీని నియమిస్తూ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భరత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో సదుం మండలంలో పల్లెబాటలో ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం మస్తాన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, నియోజకవర్గ పరిశీలకులు జింకా వెంకటచలపతి, మండల అధ్యక్షుడు గంగాధరం, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గణపతి, మాజీ ఎంపీటీసీ జిలానీ, ఆవులపల్లి సర్పంచ్ కొదండరాజు, రమణారెడ్డి పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం



రాజారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

సోమల: టీడీపీ నేతల దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ నేత పీఎల్ఆర్ రాజారెడ్డిని బుధవారం రాత్రి తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పరామర్శించారు. గత నెలలో టీడీపీ నేతల దాడిలో రాజారెడ్డి గాయపడిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి

పలమనేరు: పట్టణ సమీపంలోని బీజేపీ కార్యాలయంలో లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతిని ఆ పార్టీ నేతలు బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను వారు వివరించారు. జైజవాన్, జైకిసాన్ నినాదానికి ప్రాణం పోసిన మహనీయుడు శాస్త్రి అన్నారు. నేటి యువత ఆయన బాటలో పయనించాలన్నారు. ఇందులో పార్టీ పట్టణ అధ్యక్షుడు తాతయ్య, గిరిబాబు, వెంకటేష్, సంజయ్, సత్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మాజీ స్పీకర్‌కు సన్మానం



పుంగనూరు: కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ రమేష్‌కుమార్ బుధవారం పుంగనూరులో పర్యటించారు. ఏటా శ్రీనివాసపురం నుంచి సుమారు 1500 మంది భక్తులు కాలినడకన తిరుమలకు వెళ్లడం ఆనవాయితీ. భక్తులకు పుంగనూరులో రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు విజయకుమార్, పారిశ్రామికవేత్త రెడ్డెప్ప, రెడ్డిభాస్కర్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంఎం ఆనంద, రామకృష్ణ, హరినాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్రాంతి వెలుగులు నిండాలి



సంక్రాంతి కానుకను అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని చిత్తూరు ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త భరత్ అన్నారు. బుధవారం స్త్రీశక్తి భవనంలో మండలవ్యాప్తంగా వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, కార్మికులకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు సకాలంలో అందిస్తున్న ఘనత ప్రజా సేవకులకు దక్కిందన్నారు. సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్ల పనితీరు హర్షనీయమన్నారు. మహిళా ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడం గొప్ప విషయమన్నారు. ప్రజలకు సేవలందిస్తున్న ప్రతి ఉద్యోగి పండుగ వేళ సుఖసంతోషాలతో ఉండాలని తన సొంత నిధులతో ఎమ్మెల్సీ భరత్ సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారని మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి అన్నారు. మండలవ్యాప్తంగా మొత్తం 980 మంది మహిళా ఉద్యోగులు, కార్మికులకు సంక్రాంతి కానుకలను అందజేశారు.

కార్యకర్త కుటుంబానికి అండగా..

మండలంలోని పెద్దతాండా గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చిన్నస్వామినాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీనిపై కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇచ్చిన ఎమ్మెల్సీ బుధవారం మృతుని కుమారుడు విజయ్‌కుమార్ ఉన్నత చదువుల కోసం రూ.40 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, పార్టీ కోకన్వీనర్లు చంద్రారెడ్డి, బాబురెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణప్పగౌడు, మండల కోఆప్షన్ సభ్యుడు బరకతుల్లా, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, రెస్కో, ఏఎంసీ డైరెక్టర్లు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎంఈఓ బాషా, సీడీపీఓ అరుణ పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: మండలంలోని 1,147 మందికి, కుప్పం రూరల్‌లో 1,297 మందికి, మున్సిపాలిటీలో 598 మందికి, గుడుపల్లిలో 770, రామకుప్పం మండలంలోని 988 మందికి సంక్రాంతి కానుకలను అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ భరత్ చెప్పారు. మహిళా ఉద్యోగులు, వలంటీర్ల కుటుంబాలు సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలనే కానుకలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ లోకేశ్వరరావు, వైస్ ఎంపీపీ పట్టాభి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

పెద్దపంజాణి: పలమనేరు రెవెన్యూ డివిజనల్ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆర్డీఓ శివయ్య తెలిపారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీపీ రెడ్డెప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూముల సమస్యల పరిష్కారానికి రీసర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామాల్లో రీసర్వే కోసం అధికారులు వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధులు, రైతులు సహకరించాలని కోరారు. తహసీల్దార్ హనుమంతు, మండల కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచ్‌లు రమేష్ బాబు, భాస్కర్ పాల్గొన్నారు.

పంటల వివరాల నమోదు తప్పనిసరి



పంట వివరాల నమోదును ప్రారంభిస్తున్న సర్పంచ్

పెద్దపంజాణి: సాగు చేసిన పంటలను రైతులు ఈ క్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సర్పంచ్ రమేష్ బాబు అన్నారు. బుధవారం కోగిలేరు పంచాయతీ బసవరాజు కండ్రిగ గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కుగాను రైతులు సాగు చేసిన పంటలను ఆర్బీకేల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని సంప్రదించి పంట వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ రాయితీలు, నష్ట పరిహారం అందాలంటే ఈ క్రాప్‌లో నమోదై ఉండాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ ఏడాది అందుబాటులోకి మార్కెట్



మార్కెట్ యార్డులో పనులను పరిశీలిస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

వి.కోట: ఈ ఏడాది మండలంలో మినీ మార్కెట్ పనులు పూర్తి చేసి మామిడి రైతులకు అందుబాటులోకి తెస్తామని పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివునికుప్పం గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న మినీ మార్కెట్ యార్డ్ పనులను ఆయన కమిటీ డైరెక్టర్లు, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. వి.కోట మండలం మూడు రాష్ట్రాల కూడలి కావడంతో జిల్లా రైతులతో పాటు కర్ణాటక, తమిళనాడు రైతులు కూడా వి.కోట వ్యవసాయ మార్కెట్‌ను ఆశ్రయిస్తుంటారని తెలిపారు. ఈ ప్రాంత మామిడి రైతులకు సౌకర్యవంతంగా ఉండేందుకు మామిడి కాయల మార్కెట్‌ను నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. డైరెక్టర్లు ఆంజనేయులు కార్యదర్శి సంజీవకుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెల పెంపకంపై అవగాహన



రైతులకు సూచనలిస్తున్న సర్జన్‌రావు

పలమనేరు: పట్టణ సమీపంలోని పశువులు, గొర్రెల పరిశోధన కేంద్రంలో బుధవారం గొర్రెల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో అన్నమయ్య జిల్లా తూముకుంట గ్రామానికి చెందిన గొర్రెల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన పరిశోధన సంచాలకులు డాక్టర్ సర్జన్‌రావు, విస్తరణ సంచాలకులు డాక్టర్ వెంకటనాయుడు, సుజాత గొర్రెలకు సోకే వ్యాధులు, నివారణ చర్యలు, పోషణ తదితరాలపై వివరించారు. కార్యక్రమంలో ఎల్ఆర్ఎస్ సైంటిస్ట్ డాక్టర్ వేణు, స్థానిక వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బమ్మ, సిబ్బంది, ప్రేరణ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ స్వర్ణలత పాల్గొన్నారు.